## పాఠశాలల సందర్శన

తాండూర్, నవంబర్ 22 : మండలంలోని గోపాల్‌నగర్‌లో ఎంపీపీఎస్, అచ్చలాపూర్‌లో ఎంపీపీఎస్, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలను బుధవారం మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ సందర్శించారు. గోపాల్‌నగర్ పాఠశాలలో 37 మంది విద్యార్థులకు గాను 37 మంది హాజరు కాగా వందశాతం హాజరు ఉన్నందుకు ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, ఉపాధ్యాయుడు సతీశ్‌ను అభినందించారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయకృష్ణ, ఉపాధ్యాయులు, సీఆర్పీ నాగరాజు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.




# ఓటమి భయంతోనే వివేక్ దిగజారుడు వ్యాఖ్యలు

■ తండ్రిలాంటి కేసీఆర్‌ను తిట్టడానికి నోరెలావచ్చింది ■ చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభుత్వ విప్ బాల్కసుమన్


మంచిర్యాలలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బాల్కసుమన్, పక్కన చీఫ్ విప్ భానుప్రసాద్‌రావు

మంచిర్యాలటౌన్, నవంబర్ 22 : ఓటమి భయంతోనే చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని ప్రభుత్వ విప్, చెన్నూరు అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ అన్నారు. బుధవారం మంచిర్యాలలోని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే దివాకర్‌రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చీఫ్ విప్, ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావుతో కలిసి మాట్లాడారు. నిన్న తండ్రి లాంటి కేసీఆర్ పై వివేక్ చేసిన వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. చావు నోట్లో తలపెట్టి, ఆమరణ నిరాహార దీక్ష చేసి, తెలంగాణను సాధించి, పదేళ్ల పాటు తెలంగాణను పరిపాలించిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని, అలాంటి వ్యక్తిపై డబ్బు అహంకారంతో మాట్లాడడం దారుణమని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి, 1969లో సాధ్యం కాని తెలంగాణను ఢిల్లీ మెడలు వంచి సాధించిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. వివేక్ తండ్రి వెంకటస్వామి మరణించినప్పుడు ఆయన శవాన్ని గాంధీభవన్‌కి కూడా తీసుకురాకుండా కాంగ్రెస్ అవమానించిందని, కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్ఠించడమే కాకుండా ఆయన జయంతి..వర్ధంతిలను అధికారికంగా నిర్వహిస్తున్నారన్నారు. అలాంటి గొప్ప వ్యక్తిని దూషించడానికి వివేక్‌కు నోరెలా వచ్చిందని ప్రశ్నించారు.సోషల్ మీడియాలో కేసీఆర్‌పై, తనపై అడ్డగోలుగా విమర్శిస్తున్నారని, ఫేక్ వీడియోలు, మార్ఫింగ్ ఫొటోలతో దుష్ప్రచారం చేస్తున్నారని, అయినా మేము సంయమనంతో వ్యవహరిస్తున్నామన్నారు. వివేక్, అతని కుటుంబ సభ్యులు, ఆయన సొంత మీడియాలో అడ్డగోలుగా ఆరోపణలు చేసినా సహిస్తున్నామని, ఈ దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని కోరారు. నియోజకవర్గంలో అడ్డ అదుపు లేకుండా డబ్బు సంచులతో, నోట్ల కట్టలతో మా లీడర్లను కొంటున్నారని, విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేసి ధన రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. దొంగే.. దొంగ దొంగా అన్న చందంగా వివేక్ పద్ధతి ఉన్నదని, ఓటమి భయంతో దిగజారిపోయి వ్యవహరిస్తున్నాడని అన్నారు. విశాఖ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి ఆర్టీజీఎస్ ద్వారా విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు రూ. 8 కోట్లు బదిలీ చేసింది వాస్తవం కాదా అని, మొన్న రూ. 50 లక్షలను చెన్నూరుకు తరలిస్తూ ఆధారాలతో సహా దొరికిన విశాఖ ఇండస్ట్రీస్‌కు చెందిన జూనియర్ ఎగ్జిక్యూటివ్ కంజుల రవి కిశోర్, వెలుగు పత్రిక మార్కెటింగ్ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్న ముదిగంటి ప్రేమ్ కుమార్‌లను పోలీసులు అరెస్టు చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. నిజంగా తప్పు చేయకపోతే వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలని అన్నారు. వచ్చే ఒకటీ రెండు రోజుల్లో లీడర్ల కొనుగోలు వ్యవహారాన్ని ప్రజాక్షేత్రంలో ఉంచుతామని, నాడు ఎంపీగా వివేక్ తండ్రి వెంకటస్వామి, మంత్రిగా అన్న వినోద్, ఎంపీగా వివేక్‌లు పనిచేశారని, ఆ సమయంలో జరిగిన అభివృద్ధి ఏమిటో, తెలంగాణ వచ్చిన ఈ పదేళ్లలో అభివృద్ధి ఏమిటో తాను బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.

### ఐటీ, ఈడీ దాడులు బీజేపీ పనే

చీఫ్ విప్ భానుప్రసాద్‌రావు

బీజేపీ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా, పబ్లిసిటీ కమిటీ చైర్మన్‌గా ఉండి పార్టీకి వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్‌లో చేరిన వివేక్‌పై బీజేపీ కక్ష తీర్చుకుంటున్నదని చీఫ్‌విప్, ఎమ్మెల్సీ భానుప్రసాదరావు అన్నారు. విశాఖ ఇండస్ట్రీస్ కార్యాలయాలపై, వివేక్ ఇండ్లపై ఐటీ, ఈడీ దాడులు బాల్కసుమన్, బీఆర్ఎస్ పనేనని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, కేంద్రంలో ఉన్న బీజేపీకి నీవు చేసిన మోసాన్ని.. వాళ్లు ఎలా విడిచిపెడతారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకుల ఇండ్లపై కూడా ఐటీ దాడులు అవుతున్న విషయాన్ని ఆయన గుర్తుకు చేశారు. వివేక్‌కు సంబంధించిన వివరాలన్నీ బీజేపీ చేతిలో, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేతిలో ఉన్నాయని, పార్టీకి వెన్నుపోటు పొడిచిన నీకు వారు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఐటీ, ఈడీ శాఖలు కేంద్రం పరిధిలో ఉంటాయని, బీఆర్ఎస్‌కు వాటితో ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు. ఓటమి భయం పట్టుకునే వివేక్ కేసీఆర్‌పై, బాల్క సుమన్‌పై ఇష్టారీతిన మాట్లాడుతున్నారని, కేసీఆర్‌పై మాట్లాడే స్థాయి ఆయనకు లేదని అన్నారు. ఆరుసార్లు పార్టీలు మారిన వివేక్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, అందుకే నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. ఈ నెల 30న ప్రజలు ఓటుతోనే వివేక్‌కు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, టీబీజీకేఎస్ నాయకులు కెంగెర్ల మల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు అందుగుల శ్రీనివాస్, డాక్టర్ రాజారమేశ్, గాదె సత్యం, అత్తి సరోజ, గోగుల రవీందర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## కొనసాగుతున్న ఐటీ సోదాలు..

తాండూర్, నవంబర్ 22 : మంచిర్యాల జిల్లా తాండూరు మండలం రేపల్లెవాడ సమీపంలోని మహేశ్వరి జిన్నింగ్ మిల్లులో రెండో రోజు ఐటీ అధికారుల సోదాలు కొనసాగాయి. జిన్నింగ్ మిల్లు కంపెనీ ప్రారంభమైనప్పటి నుంచి నేటి వరకు సంబంధించిన డాక్యుమెంట్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. మంగళవారం ఉదయం 6 నుంచి ప్రారంభమైన ఈ ఐటీ సోదాలు బుధవారం కూడా అధికారులు అక్కడే ఉండి మిల్లులోకి ఎవరిని అనుమతించకుండా విచారణ చేపడుతున్నట్లు సమాచారం. ఐటీకి సంబంధించిన డాక్యుమెంట్లను తప్పుదోవ పట్టించి వారి రికార్డు ప్రకారం సరిగ్గా లేనందున అత్యధికంగా లావాదేవీలు నడిపి రికార్డుల పరంగా తక్కువ మోతాదులో చూపించి తప్పుదోవ పట్టించినందుకు వాటికి సంబంధించిన డాక్యుమెంట్లను పరిశీలిస్తూ పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు ఐటీ శాఖకు సంబంధించిన అధికారులు సమాచారాన్ని మీడియాకు అందిస్తే తప్ప జిన్నింగ్ మిల్లు లోపల జరిగే సోదాల విషయాలు ఎవరికీ తెలియడం లేదు. స్థానిక పోలీసులు మాత్రం జిన్నింగ్ మిల్లు బయట ప్రాంతంలో ఉండి మిల్లు లోపలికి ఎవరిని అనుమతించకుండా పహార కాస్తున్నారు.


తాండూర్ మహేశ్వరి జిన్నింగ్ మిల్లులో సోదాలు చేస్తున్న ఐటీ అధికారులు

## మానవత్వం చాటుకున్న డీసీబీ మేనేజర్

చెన్నూర్ టౌన్, నవంబర్ 22 : చెన్నూర్‌కు చెందిన డీసీబీ (బ్యాంక్) మేనేజర్ గోపు విజయేందర్ రెడ్డి మానవత్వం చాటుకున్నాడు. చెన్నూర్‌లో ఏడో తరగతి చదువుతున్న విద్యార్థికి సకాలంలో సాయం అందించారు. వివరాలకు.. స్థానిక ఓ హోటల్లో డీసీబీ మేనేజర్ భోజనం చేస్తున్నాడు. ఆ సమయంలో పక్క టేబుల్‌లో అన్నం తింటున్న విద్యార్థి ఫిట్స్ వచ్చి కిందపడిపోయాడు. వెంటనే స్పందించిన మేనేజర్ విద్యార్థిని స్థానిక ప్రభుత్వ దవాఖానకు తరలించాడు. అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం దవాఖానకు తన సొంత ఖర్చులతో పంపించాడు. తానే స్వయంగా అంబులెన్స్ మాట్లాడి, విద్యార్థి కుటుంబానికి ఖర్చుల నిమిత్తం డబ్బులు ఇచ్చి పంపించారు. కాగా విద్యార్థి మహారాష్ట్ర సిరొంచ సమీపంలో గల ఓ చిన్న గ్రామంలో ఉంటాడని తెలిసింది. విద్యార్థికి మొబైల్ పట్టుకుంటే ఫిట్స్ రాకపోవడం, వదిలేస్తే తరచూ ఫిట్స్ వస్తున్నట్లు సమాచారం.


చికిత్స పొందుతున్న విద్యార్థితో మాట్లాడుతున్న డీసీబీ మేనేజర్

## రైల్వే స్టేషన్‌లో చోరీ

కాగజ్‌నగర్, నవంబర్ 22 : కాగజ్‌నగర్‌లోని రైల్వే స్టేషన్‌లో బంగారం, డబ్బులు దొంగలించబడ్డాయని బాధితుడు హనుమంతు బుధవారం వాపోయాడు. మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన హనుమంతు కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన అమ్మాయితో వివాహం జరిగింది. ప్రైవేట్ ఉద్యోగరీత్య హనుమంతు హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నాడు. రెండు రోజుల క్రితం అత్తగారింటికి వచ్చిన హనుమంతు బుధవారం హైదరాబాద్ తిరుగు ప్రయాణం కోసం కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్ చేరుకున్నారు. కుటుంబా సమేతంగా రైలు కోసం వేచి ఉన్న ఆనంతరం రైలు ప్లాట్‌ఫాంపై రాగానే రైలు ఎక్కెక్రమంలో అక్కడే ఉన్న ఓ వ్యక్తి హైండ్ బ్యాగును క్షణాల్లో దొంగలించాడు. ఆ బ్యాగులో సుమారు నాలుగు తులాల బంగారు ఆభరణాలు, రూ.10 వేలు నగదు ఉందని బాదితుడు స్పష్టం చేశాడు. బాదితుడు రైల్వే పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు అప్రమత్తమై తనిఖీలు నిర్వహించారు. అయితే రైల్వే స్టేషన్‌లో కనీసం సీసీ కెమేరాలు లేకపోవడంతో దొంగలించిన వ్యక్తి తెలియలేదని బాదితులు వాపోతున్నారు.

## మద్యం పట్టివేత

కాగజ్‌నగర్, నవంబర్ 22: కాగజ్‌నగర్ మండలం ఈస్గం విలేజ్ నంబర్-5లో వాహనాలు తనిఖీ చేస్తుండగా గైన్ ప్రసంజిత్ వాహనంలో 12 ఓసీ క్వాటర్లు, (180 ఎంఎల్), వాహనం స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ మంగమ్మ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ కిషన్, సిబ్బంది కుమార్, రవి, స్రవంతి, మల్లేశ్ పాల్గొన్నారు,